# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 10-08-2016**

ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు కేబినెట్ సబ్ కమిటీ సమావేశం డిప్యూటి సిఎం మహమూద్ అలీ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగింది. కొత్త జిల్లాల ఏర్పాటుపై ఇప్పటీ వరకు వచ్చిన అభిప్రాయాలు, ప్రతిపాదనలను పరిశీలించి చర్చించారు. ఈ నెల 12 నుంచి వరుసగా మూడు రోజుల పాటు జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 12న ఉదయం 9 గంటల నుండి ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి లో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అవుతుంది. జోనల్ వ్యవస్థతో పాటు ఇతర ఉద్యోగ సంబంధ అంశాలపై చర్చిస్తుంది. 12న ఉదయం 11 గంటల నుంచి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు, 13న కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, 14న మహబూబ్ నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమావేశం వుంటుంది. ఈ సమావేశాల్లో ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ లు పాల్గొంటారు..

**సిపిఆర్ఓ టు సిఎం**